క్లుప్తంగా

కొత్తూరుకు పెరిగిన భక్తుల రద్దీ



స్వామి వారికి పూజలు చేస్తున్న భక్తులు

పాణ్యం: మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల తాకిడి పెరిగింది. ఆదివారం స్వామి వారికి ప్రతికరమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్‌లు నిండిపోయాయి. స్వామి వారి దర్శనానికి గంటలకుపైగా సమయం పట్టింది. భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. అంతేకాక స్వామి వారి దర్శనమనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేసినట్లు చెప్పారు.

కులగణన సర్వే పూర్తి చేయాలి

కోడుమూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన సర్వేను మండలంలో వందశాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ సూచించారు. ఆదివారం సెలవుదినమైనప్పటికీ గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు మండలంలోని గ్రామాల్లో పర్యటించి కులగణన సర్వేను చేశారని, ఆదివారం సాయంత్రానికి మండలంలో 85 శాతం వరకు సర్వే పూర్తయిందని, మిగిలిన ఇళ్లను గ్రామసచివాలయ సిబ్బంది, వలంటీర్లు సందర్శించి పొరపాట్లకు తావులేకుండా త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.

నేడు స్పందన

కోడుమూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ జయన్న ఆదివారం తెలిపారు.కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ఏవైనా సమస్యలుంటే ప్రజలు అర్జీల రూపంలో సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు.

గూడూరు: సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని తహసీల్దార్ వెంకటరమణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధికారులందరూ పాల్గొనాలని కోరారు.

లైన్‌మ్యాన్ మృతికి సంతాపం

సి.బెళగల్: మండల కేంద్రంలో నివాసముంటున్న జూనియర్ లైన్‌మ్యాన్ గొల్ల మద్దిలేటి (42) అనారోగ్యంతో శనివారం రాత్రి కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గూడూరు ఏడీఈ జేసన్, మండల ఏఈ సుకుమార్ ఆదివారం తమ సిబ్బందితో కలిసి మృతుడి ఇంటికి చేరుకుని, మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. గూడూరు ఏఈ నాయక్, ఎల్‌ఐ రామకృష్ణుడు, లైన్‌మెన్ శ్రీనివాసులు, అసిస్టెంట్ లైన్‌మ్యాన్ మధుమోహన్, ఆచారి తదితరున్నారు.

దరఖాస్తు చేసుకోండి

పాణ్యం : 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారి అనురాధ సూచించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘ సూచనల మేరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఆన్‌లైన్‌లో, సంబంధిత బీఎల్‌ఓకు దరఖాస్తు అందించవచ్చన్నారు.

ఎంపీడీఓల బదిలీ

పాణ్యం : పాణ్యం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఎం.దస్తగిరి బదిలీపై అనంతపురం జిల్లాకు వెళ్లారు. దస్తగిరి నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఆయనను బదిలీ చేశారు.

ఓర్వకల్లు : సాధారణ ఎన్నికల్లో భాగంగా భారత ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాల మేరకు ఓర్వకల్లు ఎంపీడీఓ ఏ.శివనాగప్రసాద్ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు.

స్పందనకు హాజరుకాకపోతే చర్యలు

సి.బెళగల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని తహసీల్దార్ శేషఫణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్పందనకు గైర్హాజరయ్యే అధికారులపై కలెక్టర్ కార్యాలయానికి చర్యల నిమిత్తం నివేదిక పంపుతామన్నారు. అలాగే సమస్యలపై మండలంలోని ప్రజలు వినతి పత్రాలు అందజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

అమ్మాయిలు కూడా రక్తదానం చేయాలి

కర్నూలు(హాస్పిటల్): అమ్మాయిలు కూడా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని డేనియల్ రాజు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుమన్ కోరారు. ఆదివారం స్థానిక వెంకటరమణ కాలనీలోని విశాల్ మార్ట్ వారితో కలిసి డేనియల్ రాజు ఫౌండేషన్ వారు వారు రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో స్టోర్ మేనేజర్ డేనియల్, హసీనాతో పాటు 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. కార్యక్రమంలో జ్యోతి, మానస, సునీల్, గౌస్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.

మార్గం సుగమం.. ప్రయాణం సురక్షితం

- టీడీపీ హయాంలో అధ్వానంగా రహదారులు
- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు
- మండల ప్రజలకు తప్పిన ఇక్కట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



నాడు గుంతలమయంగా గడివేముల-మంచాలకట్ట రహదారి



నేడు నిధులు మంజూరు చేయడంతో నూతన రహదారి

గడివేముల: టీడీపీ ప్రభుత్వ హయాంలో గోతుల రహదారులతో రాకపోకలకు ఇబ్బందులుండేవి. మండలంలోని కొన్ని గ్రామాలకు వెళ్లాలంటే అధ్వా న రోడ్లతో అవస్థలు తప్పేవి కావు. అత్యవసర సమయాల్లో 108, అంబులెన్స్ తదితర సేవలు అందక గిరిజనులు నానా అవస్థలు పడ్డారు. వర్షాలు కురిస్తే రోడ్లపై గోతుల్లో నీరు చేరి వాహనచోదకులు, పాద చారులు ప్రమాదాల బారిన పడేవారు. రహదారులు బాగు చేయాలని ప్రజలు అప్పటి టీడీపీ పాలకులకు ఎన్ని వినతులిచ్చినా స్పందించే నాథుడు కరువయ్యారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలోని పలురోడ్లకు మోక్షం కలిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారు. దీంతో కొత్త రోడ్డు వేయడంతో మండలప్రజలు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

రూ.2కోట్ల గడివేముల-కర్నూలు రహదారి మరమ్మతు

కొన్నేళ్ల నుంచి గడివేముల-కర్నూలు రహదారిలోని మంచాలకట్ట, గని గ్రామం వరకు గుంతల మయంతో రోడ్డు అధ్వానంగా ఉండేది. గడివేముల నుంచి గని గ్రామం వరకు 12 కిలోమీటర్లు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. ఈ రహదారిలో పెద్దపెద్ద గుంతలు పడటంతో అందులో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యను గుర్తించి దాదాపు రూ.2 కోట్లతో రహదారికి మరమ్మతులు చేయించింది.

రూ.23 లక్షలతో కొర్రపోలూరు రోడ్డు నిర్మాణం

గత కొన్ని రోజుల నుంచి గడివేముల-వెలుగోడు రహదారిలోని కొర్రపోలూరు గ్రామానికి వెళ్లె రహదారి గుంతల మయంతో ఆధ్వానంగా ఉండేది. గడివేముల నుంచి కొర్రపోలూరు మూడు కిలోమీటర్లు వెళ్లాలంటే అవస్థలు పడాల్సి వచ్చేది. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఆయన చొరవ తీసుకొని రూ.23 లక్షలతో కొత్తగా తారోడ్డును నిర్మించారు.

రూ. 2 కోట్లతో పెసరవాయి రోడ్డు

కొన్నేళ్ల నుంచి బూజునూరు బాట వద్ద నుంచి పెసరవాయి గ్రామం వద్దకు గుంతల మయంతో అధ్వానంగా ఉండేది. గడివేముల నుంచి పెసరవాయికి ఏడు కిలోమీటర్లు వెళ్లాలంటే గతుకుల రోడ్డులో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. వర్షకాల సమయంలో అయితే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి ఉండేదని గ్రామస్తులు చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజల కష్టాలను ప్రభుత్వం గుర్తించి రూ.2 కోట్లు మంజూరు చేయడంతో కొత్త తారురోడ్డు వేశారు. రోడ్డు నిర్మాణం జరగడంతో ప్రయాణం సాఫీగా సాగుతోందని వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.1.80 కోట్లతో తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మండల పరిధిలోని గని మజరా గ్రామం వైకే తండా అర్చీ నుంచి రంగల్‌దర్వేశ్‌ఖాద్రి దేవాలయం వరకు 3.5 కిలోమీటర్లకు రూ.1.80 కోట్లతో తారురోడ్డు నిర్మాణానికి ఇటీవల పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు. రోడ్డు పనులు శరవేగంగా జరగుతున్నాయి. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు.

ఇది కదా.. అభివృద్ధి



నాడు గుంతలమయంగా ఉన్న పెసరవాయి రహదారి



నేడు బాగుపడిన బూజునూరు-పెసరవాయి రహదారి



గడివేముల-కొర్రపోలూరు రహదారి నాడు గుంతలయం



నిధులు కేటాయించడంతో నేడు బాగుపడిన రహదారి

ప్రభుత్వం చొరవతో రోడ్డు బాగు



మా ఊరి రోడ్డు గత కొన్ని రోజుల నుంచి అడుగుకో గుంత అన్న చందంగా ఉండేది. గుంతలు ఉండటంతో అనేక పర్యాయాలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. రోడ్డు పరిస్థితిని, గ్రామస్తులు పడుతున్న అవస్థలను చూసి రోడ్డును మంజూరు చేయించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కృతజ్ఞతలు.

– నిరంజన్‌రెడ్డి, పెసరవాయి గ్రామం

ఇబ్బందులు తప్పాయి



గతంలో బూజునూరు బాట వద్ద నుంచి మా గ్రామానికి వెళ్లాటంటే రహదారి అస్తవ్యస్థంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోని అర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో మా గ్రామానికి కొత్తగా తారురోడ్డు వేశారు. ఇప్పుడు ఏ సమయంలోనైనా ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ఇబ్బంది లేదు.

– శేఖర్, సర్పంచ్, పెసరవాయి గ్రామం

ఇప్పుడు రోడ్డు బాగా ఉంది



గతంలో తలముడిపి బాట వద్ద నుంచి మా గ్రామానికి వెళ్లాటంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. 7 కిలోమీటర్ల ప్రయాణించాలంటే 45 నిమిషాలు పట్టేది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్డు బాగుచేయడంతో చాలా సంతోషంగా ఉంది. మా ఊరి రోడ్డులో ప్రయాణం హాయిగా ఉంది.

– మాబు, మంచాలకట్ట గ్రామం



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన తడకనపల్లె టీడీపీ శ్రేణులు

టీడీపీకి భారీ షాక్

- తడకనపల్లెలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 20 కుటుంబాలు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: మండలంలో టీడీపీకి షాక్ తగిలింది. తెలుగుదేశంలో ఎంత కష్టపడినా గుర్తింపు లేదని మండల పరిధిలోని తడకనల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఆదివారం ఆ పార్టీని వీడి నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాముడు,మాదమ్మ, సంజీవయ్య, సంతోషమ్మ, లక్ష్మన్న, లక్ష్మీదేవి, వేణుగోపాల్,రామాంజనేయులు,లక్ష్మీదేవి,ఆంజనేయులు, మాదేవి,సంజీవయ్య, అఖిల, చిట్టెమ్మ, సంధ్య, వెంకటేశ్వరమ్మ, స్వాములు,భాస్కర్‌లకు ఎమ్మెల్యే కాటసాని కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమపాలన, వెనుకబడిన వర్గాల కు కల్పిస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై పార్టీలో చేర డం ఆనందరంగా ఉందన్నారు. ఇప్పటికే 50 శాతం నామినేట్ పదవుల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీలకు కేటాయి ంచడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.

మహిళల అభ్యున్నతికి జగనన్న కృషి



పొదుపు మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



సభకు హాజరైన మహిళలు

గూడూరు: మహిళల అభ్యున్నతికే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలను విడతల వారీగా మాఫీ చేశారన్నారు. ఆదివారం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గో విడత సంబరాలు జరిగాయి. పట్టణంలోని 372 సంఘాల్లోని 3,737 మంది సభ్యులకు రూ.9,0037,102 మంజూరు కాగా ప్రస్తుత నాల్గో విడతకింద రూ. 2,25,09,112 మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన మెగా చెక్కును అధికారులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం కావడంతో రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని వాటిని నమ్మొద్దని ప్రజలను కోరారు. అలాగే రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ పార్టీతో చేరి షర్మిల విమర్శలు సంధించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.షర్మిల ముసుగులో చంద్రబాబు రాష్ట్రంలో కొత్త నాటకానికి తెర తీశాడని, ఆ నాటకానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగనన్న విజయాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. జనం మదిలో జగనన్న శాశ్వత స్థానం ఏర్పాటు చేసుకున్నారని, వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరోసారి ఫ్యాన్ ప్రభంజనం చాటడం ఖాయమన్నా రు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లాం, బోయ లక్ష్మన్న,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, మెప్మా సీఎంఓ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జే.ఆబేల్, కే.నాగులాపురం నరసింహారెడ్డి, చనుగొండ్ల మహేశ్వరరెడ్డి, మునుగాల రామాంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహానగరంగా అభివృద్ధి



కార్యక్రమానికి హాజరైన ప్రజలు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, అధికారులు

- కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున ప్రగతి పనులు
- టూరిజం స్పాట్‌గా కొండారెడ్డి బురుజు
- నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ వెల్లడి
- కొండారెడ్డి బురుజు వద్ద వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం
- అబ్బుర పరచిన 3 డి లేజర్ షో

కర్నూలు (టౌన్): కర్నూలును మహానగరంగా తీర్చిదిద్దేందుకు వందల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. కొండారెడ్డి బురుజు వద్ద రూ. 2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. కొండారెడ్డి బురుజు ప్లాజా, పార్కు, ఫుడ్ కోర్టు 3 డి లేజర్ షో తదితరవి అందులో ఉన్నాయి. ఆదివారం నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ, కర్నూలు రేంజ్ డిఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ క్రిష్ణకాంత్, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకాతో కలిసి మేయర్, ఎమ్మెల్యే వాటిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ బీవై రామయ్య మాట్లాడుతూ కర్నూలు అంటే కొండారెడ్డి బురుజు గుర్తుకు వస్తుందన్నారు. అయితే, గత పాలకులు ఈ చారిత్రక కట్టడాన్ని పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు తాము హైదరబాద్‌లో చార్మినార్ తరహాలో రూ. 2 కోట్లు వెచ్చించి అందంగా తీర్చిదిద్దామన్నారు. అంతేకాకుండా బురుజు చుట్టుపక్కల వివిధ అభివృద్ధి పనులతో టూరిజం స్పాట్ చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్‌సీపీ పాలనలో నగరంలో ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. స్వచ్ఛతలో 197 స్థానంలో ఉన్న కర్నూలు ఇప్పుడు 36 వ స్థానానికి ఎగబాకిందన్నారు. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి నగర రూపురేఖలు మార్చామన్నారు. రూ.500 కోట్ల తో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సుంకేసుల నుంచి సమ్మర్ స్టోరేజీ వరకు రూ.82 కోట్లతో పైపులైన్ పనులు, నగరంలో అందమైన పార్కులు, కాలనీల్లో పెద్ద ఎత్తున్న మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. హైదరబాద్-బెంగళూరు కారిడార్, ఓర్వకల్ ఇండస్ట్రియల్ కారిడార్, బ్రిడ్జి నిర్మాణాలు, ఇండోర్ స్టేడియాలు, క్రికెట్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ కోర్టుల ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కర్నూలును తమ ప్రభుత్వం న్యాయరాజధానిగా ప్రకటించి మానవహక్కుల కమిషన్, లోకాయుక్తా , వక్ఫ్‌బోర్డు రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసిందన్నారు. త్వరలో లా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు



గడివేముల జగనన్న కాలనీలో పనులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ చంద్రశేఖరరెడ్డి

గడివేముల: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం జగనన్న కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు మంజూరు చేసిందన్నారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మంచినీటి సౌకర్యార్థం రెండు బోర్లు వేయడం జరిగిందని, పైపులైన్ పనులు త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రభుత్వం కుల, మత, పార్టీలకు అతీతంగా ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ బాలచెన్ని తదితరులు ఉన్నారు.

సిద్ధం పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు: రాయలసీమ జిల్లాల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశానికి సంబంధించిన పోస్టర్లను ఆదివారం నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. ఫిబ్రవరి 3వ తేదీన అనంతపురం జరిగే సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

క్రైం కార్నర్

వివాహిత ఆత్మహత్య



రేణుక (ఫైల్)

కర్నూలు: పాతబస్తీలోని ఖండేరి వీధిలో నివాసం ఉంటున్న తెలుగు రేణుక తుంగభద్ర నదిలో పడి ఆత్మ హత్య చేసుకుంది. ఈమె భర్త రాజు చనిపోవడంతో మెట్టినింట్లో గొడవ పడి ఈ నెల 26వ తేదీన ఇంటినుంచి బయటికి వెళ్లింది. ఆదివారం ఉదయం కాలనీ సమీపంలోని తుంగభద్ర నదిలో శవమై కనిపించింది. విషయం తెలుసుకున్న ఒకటో పట్టణ పోలీస్‌లు అక్కడికి చేరుకొని మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుమారుడు జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆత్మ హత్యకు దారి తీసిన కారణాలపై విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అశోక్‌నగర్‌లో చైన్ స్నాచింగ్

కర్నూలు: స్థానిక అశోక్‌నగర్‌లో గొలుసు దొంగలు హల్‌చల్ చేశారు. కాలనీలో నివాసం ఉంటున్న ఆదినారాయణరెడ్డి సతీమణి ప్రభావతమ్మ, ఆదివారం పనిమీద బయటికి వెళ్లి తిరిగి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా ట్రినిటీ స్కూల్ దగ్గర ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ఆమెను సమీపించి మెడలో ఉన్న ఐదున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని ఉడాయించారు. ఆమె అప్రమత్తమై కేకలు వేసేలోగా వాహనం వేగం పెంచి కనపడకుండా పారిపోయారు. ఈమేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించండి

కర్నూలు(అగ్రికల్చర్):ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన పెంచాలని ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రాజాకృష్ణారెడ్డి ఇన్‌పుట్ డీలర్లకు సూ చించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ సెమినార్ హాల్‌లో దేశీ డిప్లొమ కోర్సుపై ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించారు. వర్షాభావం ఉన్న ప్రాంతాల్లో ఉద్యాన పంటల కింద కూరగాయలు, పండ్లతోటల సాగు బాగా కలిసి వస్తుందన్నా రు. ఈ పంటల సాగుకు ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజె క్టు ద్వారా సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సి డీ ఇస్తుందన్నారు. దేశీ కార్యక్రమ సమన్వయ కర్త, విశ్రాంత జేడీఏ జయచంద్ర మాట్లాడుతూ... రైతులు దాదాపు అన్ని అవసరాలకు ఇన్‌పుట్ డీలర్లనే ఆశ్రయిస్తున్నారని, వారికి చక్కటి సలహాలు, సూచనలు ఇచ్చి సహకరించాలని కోరారు.